**11** నైతిక విలువల పతనము, యుద్ధము, ప్రకృతి వైపరీత్యాలు, ప్రమాదములు, అంటురోగముల నుండి విముక్తిని పొంది శాంతి, సామరస్యములతో దేవమాత నిష్కళంక హృదయమునకు ఈ ప్రపంచమంతా అంకితమగునటుల ప్రార్థించుదము.



మొదటి దుఃఖ దేవరహస్యము: యేసు రక్త చెమట చెమర్చుట

**12** ప్రాణాంతక వ్యాధులైన క్యాన్సర్, ఎయిడ్స్‌లతో బాధపడుచున్న రోగులను దేవుడు దయతో స్వస్థపరచి, ఆ వ్యాధులు ప్రపంచమంతటా వ్యాపింపకుండునటుల ప్రార్థించుదము.



రెండవ దుఃఖ దేవరహస్యము: యేసును రాతి స్తంభమునకు కట్టి కొట్టుట

**13** అప్పుల బాధలు, పరీక్షల వైఫల్యాలు, పంట నాశనం, నిరుద్యోగ సమస్యలు, ప్రేమ వైఫల్యాలు మున్నగు సమస్యల వలయంలో చిక్కుకొని దిక్కుతోచని స్థితిలో ఉన్నవారు వాటి నుండి విడుదలను పొంది దేవుని రక్షణ వలయంలో భద్రత పొందునటుల ప్రార్థించుదము.



మూడవ దుఃఖ దేవరహస్యము: యేసుకు ముండ్ల కిరీటం ధరించుట

**14** విషరహితమైన, స్వచ్ఛమైన గాలి, నీరు మరియు ఆహారము సమస్త మానవాళికి లభ్యమగునటుల ప్రార్థించుదము.



నాల్గవ దుఃఖ దేవరహస్యము: యేసు సిలువను మోయుట

**15** నానావిధములైన హింసలకు గురియగుచున్నవారు సిలువలో వ్రేలాడిన ప్రభువు క్షమించిన ఆదర్శములో ఒకరినొకరు క్షమించుకొని శాంతి సమాధానములను అనుభవించునటుల ప్రార్థించుదము.



ఐదవ దుఃఖ దేవరహస్యము: యేసుని సిలువ శ్రమలు, మరణము

**16** కేరళ రాష్ట్రములోని వరద బాధితులు దేవుని కృప వలనను, సోదర సహకారము వలనను పునరావాస సౌకర్యములు పొంది తిరిగి సాధారణ స్థితికి చేరునటుల ప్రార్థించుదము.



మొదటి మహిమ దేవరహస్యము: యేసు ఉత్థానమగుట

**17** సమస్త మానవాళి క్రీస్తు ప్రభుని రెండవ రాకడను గూర్చి క్షుణ్ణంగా తెలుసుకొని దైవ సంకల్పానుసారం జీవించునటుల ప్రార్థించుదము.



రెండవ మహిమ దేవరహస్యము: యేసు మోక్షారోహణమగుట

**18** క్రైస్తవ తల్లిదండ్రులందరూ అనుదిన కుటుంబ జపమాల, కుటుంబ ప్రార్థనల ద్వారా తమ బిడ్డలను ఆధ్యాత్మిక మార్గములో నడిపించునటుల ప్రార్థించుదము.



మూడవ మహిమ దేవరహస్యము: పవిత్రాత్మ అపోస్తులులపై వేంచేయుట

**19** దృఢమైన ఆధ్యాత్మిక సంఘ నిర్మాణము కొరకు గురువులు, మఠవాసులు, గృహస్థ క్రైస్తవులందరూ సమిష్టిగా కృషి సల్పునటుల ప్రార్థించుదము.



నాల్గవ మహిమ దేవరహస్యము: దేవమాత మోక్షమునకు ఎత్తబడుట

**20** నేటి సమాజములో మహిళలు అసాంఘిక శక్తులచే పీడింపబడకుండా, స్వేచ్ఛాయుత వాతావరణములో గౌరవ ప్రతిష్టలతో జీవించునటుల ప్రార్థించుదము.



ఐదవ మహిమ దేవరహస్యము: దేవమాత పరలోక భూలోక రాజ్ఞిగా స్థాపన

పరిశుద్ధ జపమాలలోని ఇరవై దేవరహస్యాలతో పాటు ఇరవై విన్నపములు మాత్రమే కాకుండా వాటితో పాటు మన వ్యక్తిగత తలంపులు, ఈ నిరంతర జపమాల ఉద్యమంలో భాగస్తులైన వారి ప్రత్యేక తలంపులు, ఉత్తరించు స్థలములోని ఆత్మల కొరకును ప్రార్థించుదము.

## కొండగుడిలో జపమాల ప్రార్థనలు

ప్రతి నెల మొదటి శనివారం

ఉ॥ 10 గం॥ల నుండి సా॥ 3.30 గం॥ల వరకు
ఉపవాస ప్రార్థనలు, ఆరాధన, దివ్యపూజాబలి.
సా॥ 6.00 గం॥లకు - ఫాతిమామాత తేరుతో క్రొవ్వొత్తుల ప్రదక్షిణ

ప్రతి నెల రెండవ శనివారం మరియు చివరి ఆదివారం :
ఉ॥ 10 గం॥ల నుండి సా॥ 3.30 గం॥ల వరకు - అఖండ జపమాల

## పరిశుద్ధ జపమాల రాజ్ఞీ మహోత్సవము

అక్టోబరు 7వ తేదీన విశాఖపురి మేరిమాత పుణ్యక్షేత్రం, కొండగుడి, విశాఖపట్నం నందు పరిశుద్ధ జపమాల రాజ్ఞీ మహోత్సవమును మరియు అంతర్జాతీయ జపమాల దినోత్సవమును కడు భక్తిశ్రద్ధలతో నిర్వహించబడును. ఆరోజున ఉ॥ 10 గం॥ల నుండి సా॥ 5 గం॥ల వరకు పరిశుద్ధ జపమాల, పవిత్ర గ్రంథ వాక్యపరిచర్య, దివ్యసత్ప్రసాద ఆరాధన, స్వస్థతా ప్రార్థనలు, ఫాతిమామాత తేరుతో ప్రదక్షిణ, పాప సంకీర్తనములు, విశాఖ అగ్రపీఠాధిపతుల వారిచే దివ్యపూజాబలి సమర్పణ మున్నగు ప్రత్యేక భక్తి కార్యక్రమములు నిర్వహించబడును.

విశ్వాసులందరికీ ఇదే మా హృదయపూర్వక ఆహ్వానము



డైరెక్టర్
విశాఖపురి మేరిమాత పుణ్యక్షేత్రము
కొండగుడి, రాస్ హిల్, విశాఖపట్నం-1
ఆంధ్రప్రదేశ్, ఇండియా.
chainrosaryprayer@gmail.com
www.rosarychainprayer.com
PH : 0891 - 2562318, Cell : 9573709412



# నిరంతర జపమాల ప్రార్థన

2018 2019

# నిరంతర జపమాల ప్రార్థన - 2018

ఫాతిమామాతను "పరిశుద్ధ జపమాలమాత"గా ఆవిష్కరించిన పరమ తండ్రికి ఎల్లవేళలా కృతజ్ఞులం. విశాఖపురి మేరిమాత పుణ్యక్షేత్రం (విశాఖపట్నం) నందు ఫాతిమా మాత దర్శనముల శతవార్షికోత్సవ వేడుకలను గత యేడాది కడు వైభవంగా, భక్తి ప్రపత్తులతో జరుపుకొనియున్నాము. వందేళ్ళనాటి ఆ దర్శనములను తిరిగి కళ్ళముందు కదలాడే రీతిలో జరుపుకొనియున్నాము. యేసుని మాతయైన ఆ మరియతల్లి తనతోను, ఫాతిమాపురి చిన్నారులతోను కలసి ప్రార్థించే అవకాశం మనకు దయచేసి యున్నారు. గత అక్టోబరు 7వ తేదీ నుండి ప్రతి నెల మొదటి శనివారం సాయంత్రం ఆంగ్ల మరియు తెలుగు దివ్యపూజాబలుల అనంతరం పుణ్యక్షేత్రమునందు జ్యోతులతో, జపమాలను జపిస్తూ, ఫాతిమామాత తేరుతో ప్రదక్షిణ భక్తిశ్రద్ధలతో చేస్తూ ఆ తల్లి దీవెనలు పొందుతుండడం ఒక భక్తి కృత్యముగా మారినది. మరి ముఖ్యముగా గత 24 సం॥రాలుగా ఈ పుణ్యక్షేత్రమునందు నిరాటంకముగా విశ్వాసుల బృందము అఖండ జపమాల ప్రార్థనలో పాల్గొంటూ ఆ మరియతల్లి బలమైన వేడుదల ద్వారా దేవుడు ప్రసాదిస్తున్న దీవెనల పరంపరను పొందుతుండడం ఎంతో ఆనందదాయకం.

ప్రియ విశ్వాసులారా! ప్రకృతి వైపరీత్యాల కారణంగా నేటి ఆధునిక ప్రపంచంలో మానవ మనుగడ కష్టసాధ్యమౌతున్నది. మునుపెన్నడూ ఎరుగని రీతిలో మానసికంగా అలసిపోతూ, నిరాశా నిస్పృహలతో దయనీయ స్థితిలోనున్న మానవాళిని ఆ సర్వోన్నత సర్వేశ్వరుడు తన దివ్యవాక్కును శ్రద్ధగా ఆలకించుట ద్వారాను, విశ్వాసముతో దివ్యసంస్కారములను స్వీకరించుట ద్వారాను, భక్తి ప్రపత్తులతో, ధ్యానంతో పరిశుద్ధ జపమాలలో ఉన్న రక్షణ పరమ రహస్యములను జపించుట ద్వారాను "పవిత్రీకరణ"కు ఆహ్వానిస్తూ ఉన్నారు. రెండవ జాన్‌పాల్ జగద్గురువులు 2002వ సంవత్సరం అక్టోబరు 16వ తేదీన వ్రాసిన "కన్యమరియ జపమాల (లతీను భాషలో "రొసారియుమ్ వర్జినిస్ మరియె")" అనే అపోస్తోలిక లేఖలో మొదటి ఆర్టికల్‌లో ఈ విధంగా చెబుతున్నారు. - "పవిత్రత అనే పంటను" సమకూర్చుటకు సాధారణ భక్తి కృత్యమైన పరిశుద్ధ జపమాల ప్రస్తుత కాలములో శక్తివంతమైన ప్రార్థనాయుధముగా ఉపయోగపడుతుంది."

కతోలిక ఆధ్యాత్మిక జీవితములో ఎప్పుడైతే పరిశుద్ధ జపమాల కేంద్రబిందువుగా ఉంటుందో అప్పుడే "పవిత్రత అనే పంట" మనకు అందుబాటులోకి వస్తుంది. అదెలా అంటే - పరిశుద్ధ జపమాలలోని దేవరహస్యములన్నిటిలోను దివ్యపూజాబలి ఘట్టాలు, క్రీస్తు ప్రభుని రక్షణ కార్యములు పొందుపరచబడియున్నవి. మన ఈ ప్రపంచములోని అనేక రంగాలలో అత్యంత వేగంగా సాగుతున్న ఆధునికాభివృద్ధిని, సకల సౌకర్యములను మానవులు పూర్తిగా సద్వినియోగపరచుకుంటూ ఒకే దేవుని బిడ్డలుగా ఐక్యతతో సంఘ జీవనం సాగించడానికి బదులు, వారు ఈ ఆధునిక మాధ్యమాలకు పూర్తిగా బానిసలై, ఒంటరి జీవితానికి అలవాటుపడిపోతూ తమ జీవితాలను తామే స్వయంగా పాడుచేసుకుంటున్నారు. ఇట్టి దుస్థితి పోయి మన జీవితాలు ఉన్నత స్థితిని చేరుకోవాలంటే దేవుని చిత్తంతో పరిపూర్తిగా ఏకీభవించిన ఆ మరియతల్లి ఆదర్శ జీవితమే మనకు శరణ్యము. పరిశుద్ధ జపమాలలోని దేవరహస్యములను ఎప్పుడైతే భక్తి ప్రపత్తులతో మనం ధ్యానిస్తూ ప్రార్థిస్తామో, అప్పుడే మన అనుదిన జీవితములో జరుగుచున్న సంఘటనలకు నిజమైన అర్థాన్ని, విలువను కనుగొనగలము.

ప్రస్తుత పరిస్థితులలో పరిశుద్ధ జపమాల ప్రాముఖ్యతను తెలుసుకుని ప్రార్థించుట కొరకు పిలుపునందుకున్న కొందరు మరియమాత బిడ్డలు విశాఖ అగ్రపీఠాధిపతులు మహా ఘ॥వ॥ మల్లవరపు ప్రకాష్‌గారి అపోస్తోలిక ఆశీస్సులతో, విశాఖపురి మేరిమాత పుణ్యక్షేత్ర డైరెక్టర్ రెవ॥ ఫా॥ డోల వేళాంగణీరావు, **MSFS** నాయకత్వంలో "నిరంతర జపమాల"ను నిరాటంకంగా ప్రతి సంవత్సరం నిర్వహిస్తూ వస్తున్నారు. నిరంతర జపమాల భక్తి ఉద్యమానికి ఇది 24వ సంవత్సరం.

ఈ భక్తి ఉద్యమంలో భాగస్థులు కాగోరువారు ఈ అక్టోబరు మాసమంతా రోజులోగల 24 గంటలలో ఏదో ఒక నిర్దిష్ట గంటను ఎన్నుకొని, ప్రతిరోజూ అదే సమయంలో నిరంతర జపమాల ఉద్యమ ఉద్దేశ్యాల కొరకు (కర పత్రములో ప్రచురించబడియున్నవి) ప్రార్థించవలెను. దయచేసి మీరు ఎంచుకున్న ఆ అనుకూల సమయాన్ని పోస్టు ద్వారా గాని, ఈమెయిల్ ద్వారాగానీ మాకు తెలియపరచగలరు. మీ పూర్తి చిరునామాను ఈమెయిల్‌ను తెలియజేయవలెను. మీ సేవకై మా సేవలు ఎప్పుడూ అందుబాటులో ఉంటాయి. అక్టోబరు 7వ తేదీ పరిశుద్ధ జపమాలరాజ్ఞీ మహోత్సవమునాడు పుణ్యక్షేత్రము నందు ఉదయం 10 గం॥ల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించబడే మేరిమాత సదస్సులో, భక్తి ప్రపత్తులతో పాల్గొన రమ్మని మిమ్ములను, మీ బంధుమిత్రులను హృదయపూర్వకముగా ఆహ్వానిస్తున్నాము.



" ప్రపంచ శాంతి స్థాపనకు,
యుద్ధ విరమణకు ప్రతి దినము
జపమాలను ప్రార్థించండి."
(ఫాతిమామాత సందేశం)



# ఉద్దేశ్యములు - 2018

**1** ఈ ప్రపంచమంతటినీ పవిత్రాత్మ శక్తిచే నూత్నీకరించుటకు కావలసిన అనుగ్రహములను పరిశుద్ధ పాపుగారు అయిన ఫ్రాన్సిస్ జగద్గురువులకును మరియు ఇతర శ్రీసభ నాయకులను ప్రసాదించుమని ప్రార్థించుదము.



మొదటి సంతోష దేవరహస్యము: మంగళవార్త ప్రకటన

**2** విచారణలోని విశ్వాసులందరూ సమిష్టి ప్రార్థనలతోను, సత్క్రియలతోను తమ సంఘ నిర్మాణంలో దృఢ స్తంభాలవలె ఉండునట్లు దీవించుమని ప్రార్థించుదము.



రెండవ సంతోష దేవరహస్యము: ఎలిజబేతమ్మను సందర్శించుట

**3** మన దేశ రాజకీయ నాయకుల నుండి మరియు సభ్య సమాజము నుండి క్రైస్తవులు తగిన గౌరవము, భద్రత పొందునట్లు ప్రార్థించుదము.



మూడవ సంతోష దేవరహస్యము: ప్రభు యేసుని జననం

**4** కతోలిక సంఘమునకు దూరమగుచున్నవారు మరియు క్రీస్తునందు నమ్మకములేనివారు రక్షణ ప్రవచనము ద్వారా పరలోక రాజ్యములో ప్రవేశము పొందునటుల ప్రార్థించుదము.



నాల్గవ సంతోష దేవరహస్యము: బాలయేసుని కానుకగా సమర్పించుట

**5** ప్రపంచ నాయకులందరు క్రైస్తవ మతం పట్ల సరియైన అవగాహన పొంది శ్రీసభను కాపాడునటుల ప్రార్థించుదము.



ఐదవ సంతోష దేవరహస్యము: బాలయేసును దేవాలయంలో కనుగొనుట

**6** ఆధునిక ప్రసార మాధ్యమములన్నీ సాతాను శక్తుల మితిమీరిన వాడకం నుండియు, దుష్ట శక్తుల ప్రభావం నుండియు విముక్తి పొందునటుల ప్రార్థించుదము.



మొదటి వెలుగు దేవరహస్యము: ప్రభుని జ్ఞానస్నానము

**7** పేదలు, అనాదరణకు గురైనవారు ప్రేమ, ఆదరణ, పునరావాస సౌకర్యములు పొందునటుల ప్రార్థించుదము.




రెండవ వెలుగు దేవరహస్యము: కానాపల్లెలో పెండ్లి

**8** పీఠాధిపతులందరూ సమయానుకూలమైన సూచనలిస్తూ, గురువుల పరస్పర సహకారముతో "పీఠాధిపతులు-గురువులు-విశ్వాసులు" మధ్య ఐక్యతను నెలకొల్పునటుల ప్రార్థించుదము.



మూడవ వెలుగు దేవరహస్యము: దైవరాజ్య ప్రకటన

**9** "నేను పవిత్రుడను, కనుక మీరును పవిత్రులై ఉండుడు" అని ఆహ్వానిస్తున్న ఆ దేవుని పిలుపు మేరకు శ్రీసభ కాపరులు మరియు శ్రీసభ సభ్యులందరూ పవిత్రతయందు స్థిరపడునటుల ప్రార్థించుదము.



నాల్గవ వెలుగు దేవరహస్యము: ప్రభు దివ్యరూపధారణ

**10** క్రైస్తవ గ్రామాలన్నీ దైవవాక్కు ప్రకటన కొరకు మరియు దివ్య సంస్కారముల నిర్వహణ కొరకు అవసరమైన గురువులను కలిగియుండునటుల ప్రార్థించుదము.



ఐదవ వెలుగు దేవరహస్యము: దివ్యసత్ప్రసాద స్థాపన